జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 16-6-2025
పేజీలు : 7

# రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



**వేములవాడ కల్చరల్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు రాజన్నను దర్శించుకున్నారు. రాజన్నకు ఇష్టమైన కోడెమొక్కు చెల్లించుకుని తరించారు. అనంతరం అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు.



# విద్యుదాఘాతంతో కోరుట్లలో విషాదం

## ఇద్దరు మృతి....పలువురికి గాయాలు...

**కోరుట్ల, జూన్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధి**
విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందిన ఘటన కోరుట్ల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివార్లలోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో-విద్యుత్ షాక్ తగలడంతో పలువురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరు మృత్యువాత పడ్డారు. పట్టణ శివార్లలోని బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వినాయకుని విగ్రహం తయారు చేసి మరో చోటకు తీసుకెళ్తున్న క్రమంలో కరెంటు స్తంబాలకు మీదుగా వెల్తున్న 33 కెవి విద్యుత్ వైర్లు తగలడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్క యువకుడు విద్యుత్ వైర్లను కర్రలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.విద్యుత్ షాకు కారణంగా గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ప్రమాదంలో అల్వాల వినోద్, అల్వాల నితిన్, వెంకట్ రెడ్డి రాజేష్, నెల్లుట్ల బంటి, నెల్లుట్ల కృష్ణ, సాయినాథ్, మహారాష్ట్రకు చెందిన హనుమంతు,ఉత్తర ప్రదేశ్ కు రోషన్ ఆకాష్ రోషన్ లు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో వినోద్, సాయిలు చనిపోయినట్టుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది..



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.



**సుల్తానాబాద్ జూన్ 15 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్ర్రంలో టీయూడబ్ల్యుజె - ఐజెయు పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా పూర్వ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో...



# వేములవాడలో కూల్చివేతలు ప్రారంభం

**వేములవాడ, జూన్ 15 :**
వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పు ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాల తొలగింపు చేపట్టారు. రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ముందుభాగం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 80 అడుగుల మేరకు విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు, ఇందుకోసం రోడ్డుకు ఇరువైపులా సేకరించాల్సిన ఇళ్లు, భవనాలను గుర్తించారు. 240 మందికి పైగా నిర్వాసితులుగా గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇప్పటికే 60 మందికి పరిహారం చెల్లించింది. కొందరు రోడ్డు వెడల్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా వారికి సంబంధించిన చెక్కులను అధికారులు కోర్టులో డిపాజిట్ చేశారు. రోడ్ల వెడల్పుల్లో నష్టపరిహారం కోసం 47 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయగా, సాధ్యమైనంత త్వరలో రోడ్ల వెడల్పు ప్రారంభించాలన్న లక్ష్యంతో ఆదివారం తొలుత స్థానిక పురపాలక సంఘానికి చెందిన మటన్ మార్కెట్ ప్రాంగణాన్ని జేసీబీ సహాయంతో అధికారులు కూల్చివేశారు.

# ఖని లో అడ్లూరికి ఘన స్వాగతం



**గోదావరిఖని , జూన్ 15 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగులు,వృద్ధుల సంక్షేమం,ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గోదావరిఖనిలో ఘన స్వాగతం లభించింది.ఆదివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు.శాలువా కప్పి సత్కరించారు.పూల బొకే అందజేశారు.శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 13,048 కేసులు పరిష్కారం

**80 సైబర్ క్రైమ్ కేసులలో**

**బాధితులకు రూ 17,66,294//- తిరిగి అందజేత**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ 15:** జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ( కాంపౌండబుల్) ఐపిసి కేసులు 536 పరిష్కరించబడ్డాయి. విపత్తు నిర్వహణ కేసులు 1432 పరిష్కరించబడ్డాయి: పెట్టి కేసులు 56 పరిష్కరించబడ్డాయి, ఇ-పెట్టీ కేసులు 8568 పరిష్కరించబడ్డాయి. డ్రంక్ %డ% డ్రైవ్ కేసులు 2456 పరిష్కరించబడ్డాయి. మొత్తం 13,048 కేసులు పరిష్కరించబడ్డాయి, సైబర్ నేరాల కు సంబంధించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 78 కేసులలో బాధితులకు రిఫండ్ అయినా మొత్తం- 13,08,684/-, సీసీపీఎస్, పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన 2కేసులలో బాధితులకు తిరిగి రిఫండ్ అయినా మొత్తం - 4,57,610/- రూపాయలుగా రామగుండం పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని సిపి అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు , జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు , సిబ్బంది తదితరులను సీపీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

**-ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**



**సుల్తానాబాద్ జూన్ 15 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజె - ఐజెయు పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా పూర్వ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మాట్లాడాలే యూనియన్ నాయకులతో కలిసి వెళ్దామని అన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు విస్మరించిందని, పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నాడు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడేది మనమే:**

**టీయుడబ్ల్యు ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ:**

70 ఏండ్ల సుదీర్ఘ కాలంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం మనదేనని టీయుడబ్ల్యుజె - ఐజెయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. పెద్దపల్లి మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఇప్పించింది మన సంఘమేనని గుర్తు చేశారు. దశల వారీగా మన హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించి పోరాటానికి సిద్ధం అవుదామని చెప్పారు. శాంతి మార్గంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమ పోరాటం తప్పదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ మన హక్కుల సాధన కోసం చివరి అంకంగా పోరాటం చేయక తప్పదన్నారు. కలిసికట్టుగా ఉద్యమిస్తేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ మన జర్నలిస్టు సంఘం కేవలం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై కూడా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు జర్నలిస్టులకు ఎన్నో సాధించామని, ఇంకా సాధించాల్సిన అనేక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ తన పదవి కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేశానని తెలిపారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ తూముల సుభాష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు వంశీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్, సహాయ ఎన్నికల అధికారి గుడ్ల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె శ్రీనివాస్, సామల హరికృష్ణ, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు. అశోక్, వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నిక

**ఉపాధ్యక్షులుగా అనుమల్ల కనకారెడ్డి,నల్లాల రాజిరెడ్డి**

**కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డిలు ఎన్నిక**

**చిగురుమామిడి జూన్ 15(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా అనుమండ్ల కనకరెడ్డి,నల్లాల రాజిరెడ్డి,కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాజిరెడ్డి డైరెక్టర్లుగా శ్యామకూర సంపత్ రెడ్డి,శ్యామకూర మోహనరెడ్డి,కాటం శ్రీనివాస్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామఅధ్యక్షులు పింగిలి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు రుణపడి ఉంటామని,ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి



చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాంతాల మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంది రాజిరెడ్డి,మాజీ అధ్యక్షులు నల్లాల మధుసూదన్ రెడ్డి,మోరపల్లి సంపత్ రెడ్డి,రాజిరెడ్డి,కాట శ్రీనివాస్ రెడ్డి, అనుమల్లశ్రీకాంత్‌రెడ్డి, జంగా రమణారెడ్డి,ఇంద్రసేనారెడ్డి,పింగిలి రాంరెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,బంగారా రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**కొనరావుపేట: జూన్.15(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని కోనరావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు మండలంలోని సుద్దాల గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచుల ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ప్రజలు స్వచ్ఛందంగా ఆశీర్వదిస్తున్నారని అన్నారు ఒక్కొక్క హామీని



నెరవేరుస్తూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు నిర్విరామంగా చేశారని తెలిపారు అలాగే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జెట్ స్పీడ్ గా పనులు నిర్వహిస్తున్నారని మాట్లాడారు ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు సీనియర్ నాయకులు ఉప్పుల గంగయ్య సుంకరీ మహేష్ పరశురాములు ఉన్నారు.

## మున్నూరు కాపు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**కోనరావుపేట: జూన్.15(ప్రజాజ్యోతి):** మండలంలోని మరిమడ్ల గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాలు సమర్పించారు వర్షాలు సకలంలో కురిసి సమృద్ధిగా పంటలు పండాలని బైండ్ల వారి డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కారు.

## దుద్దిల్ల శీను బాబు కు ఘన సన్మానం

### కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), జూన్ 15:**కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శిగా నియమితులై నూతనంగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన దుద్దిల్ల శీను బాబును కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పశువైద్య శిభిరానికి స్పందన



**కోనరావుపేట:జూన్.15(ప్రజా జ్యోతి):**మండలం లోనీ కనగర్తి గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆద్వర్యంలోనిర్వహించిన పశువైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది.గ్రామంలోని పశువుల్లో వచ్చే సాధారణ వ్యాధులకు పశు వైద్యాధికారులుముత్యంరెడ్డి, రాములు పరీక్షలు నిర్వహించి మందులు వేశారు. ఈసీజన్లో పశువుల ఆరోగ్యం పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి.సూపర్వైజర్ శ్రీనివాస రెడ్డి బయాఫ్ సాగర్, శ్రీనివాస్, మహేశ్,కార్యదర్శి అండెం రాజిరెడ్డి. రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం

**చొప్పదండి, జూన్ 15(ప్రజా జ్యోతి):** చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ భవన్ మొదటి అంతస్తును ఆదివారం ముఖ్య అతిథి హన్మాండ్ల రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హన్మాండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ పర్మనెంట్ ప్రాజెక్టు లో భాగంగా దాతల సహకారంతో లయన్స్ భవన్ మొదటి అంతస్తు ప్రారంభించడం అభినందనీయమన్నారు. మంచి సేవ కార్యక్రమాలు చేస్తూ జిల్లా లోనే చొప్పదండి లయన్స్ క్లబ్ ఆదర్శం గా నిలిచిందని తెలిపారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మొదటి ఉప గవర్నర్ కోదండరామ్,రెండవ ఉప గవర్నర్ భద్రేశం, జిల్లా అడిషనల్ సెక్రటరీ జయ ప్రకాష్ చౌడా,జి ఈ టి శేగంటి నరేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ భవన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




## 11 సంవత్సరాల మోడీ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిది

### - రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి మైపాల్ రెడ్డి





**వీణవంక జూన్ 15:(ప్రజాజ్యోతి):** వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సంకల్ప సభకు అధిక సంఖ్యలో విచ్చేసిన కరీంనగర్ రూరల్ బిజెపి మండల నాయకులు,కార్యకర్తలుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరివేద మైపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ,11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని,భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమమే లక్ష్యంగా,వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. 370 ఆర్టికల్,నోట్ల రద్దు జీఎస్టీ మేకిన్ ఇండియా,ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక సాహసోపేత నిర్ణయాలు అన్నారు.ప్రజల ఆశీర్వాదం,విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు.ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు.అబద్ధపు మాటలు,మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ,మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,ఆదిరెడ్డి,మడుగురి సమ్మిరెడ్డి,దసారపు ప్రభాకర్, లింగారెడ్డి,ఎంగంటి శ్రీనివాస్, ఉడుతా కుమార్,కొమ్మిడి శ్రీనివాస్,కొండల్ రెడ్డి, రాయిశెట్టి కుమారు,అమృత ప్రభాకర్,బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి నాగరాజు హోటల్ శ్రీనివాస్ సంతోష్ రాకేష్, యాదగిరి,అజయ్ ఓదెలు, రమణారెడ్డి,కుమార్,సదానందం,బూత్ అధ్యక్షులు నాయకులు తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరెల్లి మల్లేష్, చంద్రమోహన్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ 15:** టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆరెల్లి మల్లేష్, మంథనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొమరోజు చంద్రమోహన్, అదేవిధంగా గోదావరిఖని పట్టణానికి జర్నలిస్ట్ (పతంగి) గడ్డం రవీందర్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల సీనియర్ పాత్రికేయులు అనుముల అనంతరెడ్డి, చెరుకు శంకర్, జెల్లీ శంకర్, బొంకూరి మధు, కుశనపెల్లి సహకుమార్, రాజ్ కుమార్‌తోపాటు పలువురు వర్షం వ్యక్తం చేశారు.



## వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ పాలన



**చొప్పదండి, జూన్ 15(ప్రజా జ్యోతి):** చొప్పడండి పట్టణ బి జె పి అద్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లోబి జె పి సంకల్ప సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి జె పి నాయకుడు కళ్యెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని అన్నారు. భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికిఅనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో ఎన్నో విజయాలు సాధించారని చెప్పారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివ శంకర్,సినియర్ నాయకులు సంగం నరేశ్ ,సమరసింహా రెడ్డి, అనుకరి సాయి కృష్ణా ,పూదరిమధు ,ప్రశాంత్,గంగారాం ,శ్రీరామ్,రాజేందర్,హరికృష్ణ,అనుమాండ్ల కోటేష్, శేఖర్,శ్రీను,రాజు ,పవన్ ,అకిల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

**- టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**జమ్మికుంట,జూన్ 15 (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులుఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్ బ్యూరో, జూన్ 15, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్ లోగల ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన 2004,2005 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించారు. మొదటగా పాఠశాల ఆవరణలో వేదిక వద్ద గల సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్క గురువుకు పుష్పగుచ్చాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. 20 సంవత్సరాల తరువాత ఇలా ఒకే వేదికపై కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు విద్యార్థులు.అదేవిధంగా విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ స్థాయిలో ఉండి ఉన్నతమైన స్థితిలో జీవిస్తున్నందుకు గర్వకారణంగా ఉందన్నారు ఆనాటి గురువులు. పాఠశాలలో చదివినటువంటి కాలంలో చేసిన అల్లరి పనులను, గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు గతస్మృతులను నెమరువేసుకుంటూ.. ఆప్యాయంగా పలకరించుకొని బాగోద్వేగాలకు లోనయ్యారు. వారి వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు చేసినటువంటిమంచికార్యక్రమాలనుఉపాధ్యాయులుఅభినందించినటువంటి సంగతులను నెమరు వేసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నతంగా జీవించడంలో విద్యార్థి దశలో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వార మానవ సంబంధాలు బలపడతాయాని రాబోవు తరానికి ఒక మంచి సందేశం కూడ ఇచ్చినవాళ్ళము అవుతామన్నారు. 20 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పంచుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు చెప్పుకొచ్చారు. కార్యక్రమం అనంతరం గురువులను శాలువాతో సత్కరించి వారికి జ్ఞాపికను అందజేసారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందచేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

**- గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం.**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి,శుభాకాంక్షలు తెలియచేసిన ప్రణవ్ బాబు**

**వీణవంక జూన్ 15: (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గులు పోసి పట్టాలు అందజేశారు. లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాడి రైతు కుటుంబానికి చేయూత



**కోనరావుపేట:జూన్.15(ప్రజాజ్యోతి):** మండలం లోని ధర్మారం గ్రామానికి చెందిన అన్నవేని తిరుపతి పాడి రైతు ఇటీవల గడ్డి మందు తాగి మృతిచెందగా బాధిత కుటుంబానికి పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ ఆసరి ఎల్లయ్య డైరెక్టర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము ఎల్లయ్య, అన్నబోయిన వెంకన్న, డైరెక్టర్లు బాలకిషన్ గౌతమ్ రావు, మల్లయ్య, శ్రీనివాస్, డైరీ కార్యదర్శి పరశురాములు రైతులు లక్ష్మణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల క్రీడాస్థలన్నీ కాపాడాలని కోరిన గ్రామస్తులు

**కోనరావుపేట: జూన్.15(ప్రజా జ్యోతి):** మండలంలోని సుద్దాల ప్రభుత్వ పాఠశాల క్రీడాస్థలాన్ని కొందరు కబ్జా చేసుకుని చదును చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పాఠశాల క్రీడా స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించామని అయినా కొందరు కబ్జాదారులు





శనివారం అర్ధరాత్రి ట్రాక్టర్ తో చదును చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని నిలదీశారు ఈ సందర్భంగా కబ్జాదారులు ఇట్టి భూమిని గత నాలుగు సంవత్సరాల క్రితం కొనుగోలు చేశామని అన్నారు కొనుగోలు చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కొనరావుపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాక్టర్లు పట్టుకొని స్టేషన్ కు తరలించారు క్రీడా స్థలంపై విచారణ చేపడతామని ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# నవాబుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం**

**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వవిద్యార్థులు**





**చిగురుమామిడి జూన్ 15(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 1999-2000వ 10వ తరగతికి చెందిన దాదాపు 70మంది పూర్వ విద్యార్థులు 25సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలుచేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు రాజిరెడ్డి,లింగారెడ్డి,హరికిషన్, అంజిరెడ్డి, శ్రీవాణి,పూర్వ విద్యార్థులు సిద్దుల సుదర్శన్ యాదవ్,చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ మక్బుల్ పాషా, బోయిని సంపత్,గుళ్ల కిష్టయ్య, బత్తిని వెంకటేశ్వర్, కూతురు రాజిరెడ్డి, కర్నాల శ్రీనివాస్,గుళ్ళ తిరుపతి,కూతురు శ్రీకాంత్ రెడ్డి,దామ శ్రీనివాస్,బుర్ర రాజు, బుర్రశ్రీనివాస్,జాగిరికుమారస్వామి,చంద్రశేఖర్,గూల్లశ్రీకాంత్,బత్తినిశ్రీను,రజిత,జోష్న,వీరవనిత,సుజాత,అనిత,సరళ, శ్రీలత సబిత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ డాక్టర్ భూమ్ రెడ్డి సేవలు మరువలేనివి

**రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ**

**చాడ శోభ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు**



**చిగురుమామిడి జూన్ 15(ప్రజా జ్యోతి):** ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి జనరల్ సర్జరీగా పేరుగాంచి, ఎంతోమంది పేదలకు వైద్యం అందించిన వొంటెరి భూమ్ రెడ్డి మృతి చాలా బాధాకరమని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భూమిరెడ్డి సంతాప సభను రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ డాక్టర్ గా భూమ్ రెడ్డి అందించిన సేవలను ప్రజలకు వివరించారు. మొదటి ప్రధానమంత్రి నెహ్రూ కు సైతం భూమ్ రెడ్డి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. ఇతర దేశాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కరీంనగర్ కేంద్రంగా వైద్య సేవలు అందించారని చెప్పారు. రేకొండలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ చాడ శోభ కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేక సంఘం నాయకులు పరామర్శించి,వారి మృతికి గల కారణాలను వారి కుమారులైన శ్రీధర్ రెడ్డి,మురళీధర్ రెడ్డిని అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఈ సంతాప సభలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతాల మహిపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షుడు సందిరాజు రెడ్డి,జంగ రాజిరెడ్డి,పూల లచ్చిరెడ్డి,ఇంద్రసేనారెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,లంబాడిపల్లె రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లాల మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మోరపల్లి సంపత్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి,కాటం తిరుపతిరెడ్డి,రేకుల శంకర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,సాగర్ రెడ్డి,శ్యామకూర రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కొడిమ్యాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**హాజరైన చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్**

**కొడిమ్యాల,జూన్ 15,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఆదివారం మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్ హాజరై మొక్కులు సమర్పించి,ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకోవడం జరిగింది.

# సౌగ్రాభిని పరామర్శించిన తిరుమల గంగాధర్



**కోరుట్ల జూన్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధిః** జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కోరుట్ల పట్టణ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి కి కాలుకు శస్త్ర చికిత్స జరగగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి సౌగ్రాభి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు సోగ్రాభి కుమారుడు ఏఆర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డా.జితేందర్




**కొడిమ్యాల,జూన్ 15,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్,అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డా.పి.జితేందర్ ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నాడు. ఆదివారం హైదరాబాద్ లో సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన సుమన్ టివి డాక్టర్ అవార్డును ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందుకున్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన డా.పి.జితేందర్ వైద్యవృత్తిలో ఉంటూ10 సంవత్సరాల నుండి దాదాపు 6000కు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తిచేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడినందుకు గాను,పేదలకు అందిస్తున్న మెరుగైన వైద్యసేవలను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ పి.జితేందర్ మాట్లాడుతూ ఈ అవార్డు స్పూర్తితో పేదలకు నాణ్యమైన వైద్యసేవలను అందిస్తానన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ

**కోరుట్ల జూన్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధిః**



కోరుట్ల పట్టణ మెట్ పల్లి రోడ్డులో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది. భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను, గాయపడిన వారిని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కలిసి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా ప్రకటించారు.

# నాన్నల దినోత్సవం



జగిత్యాల, జూన్15,ప్రజాజ్యోతి:

అమ్మ నాన్న లేకుండా మనం లేము కదా అమ్మ అనే పదంలో ఆ అనే అక్షరం మన నాభిలోంచి పలికితే నాన్న లో 'నా' అనే అక్షరం మన నాలుక సహాయంతో పలుకుతుంది. నాలుక లేకుండా మనం ఏమీ తినలేము. తిన్నది అరగాలంటే పొట్టలోకి వెళ్ళాలి కదా అందుకే పూర్వ రోజుల్లో అనేవారు అమ్మ కడుపు చూస్తుంది నాన్న తిండి (సంపాదించి) పెడతాడని. అంతే కాదు నాన్న అని పిలిచే వాళ్ళకి నాన్న అని పిలుపించుకొనేవారికి 'నా' అంటే 'నా' వాళ్ళు అనే భావన కలుగుతుంది. నిజం చెప్పాలంటే అమ్మ పాత్రకి లభించినంత ప్రాముఖ్యత సానుభూతి నాన్న పాత్రకు లభించదు అందేమిటో కానీ. అమ్మ చాల గొప్పదే కానీ నాన్న మాత్రం తక్కువ వాడు కాదు. నాన్న లేని కుటుంబాన్ని ఊహించలేము. పిల్లలకి ఏదైనా కావాలనుకుంటే వెంటనే గుర్తొచ్చేది నాన్న మాత్రమే అది పుస్తకం కావచ్చు పెన్ కావచ్చు కొత్తబట్టలు కావచ్చు చాల మంది పిల్లలు నాన్నని అడుగుతారు తల్లితో చెప్పలేని విషయాలు తండ్రి తో చెప్పుకునే పిల్లలున్నారంటే అందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. చాల మంది పిల్లల దృష్టిలో నాన్న ఒక హీరో బయట ప్రపంచాన్ని నాన్నతోనే చూడటం మొదలు పెడతారు పిల్లలు. పిల్లలు అడిగిన అన్నింటిని ఒకికగా తెచ్చేది నాన్నే. డబ్బులు లేకపోతే అప్పులు చేసేది నాన్నే. పెళ్ళాం పిల్లలు అడిగినవి కొనలేక వీధులన్నీ తిరిగి ఆలస్యంగా ఇంటికి చేరి వాళ్ళ చేత చీవాట్లు తినేది నాన్నే. అలాంటి సమయంలో నాన్న పడే బాధ వర్ణణాతీతం కడుపులోని కన్నీరు బయటకు రాకుండా ప్రవర్తించడం ఒక్క నాన్నకు మాత్రమే తెలుసు అనుకోకుండా వచ్చిన సమస్యలనుండి తన చర్యల ద్వారా సృష్టించుకున్న సమస్యలనుండి బయట పడలేక గిలగిల కొట్టుకునేది నాన్న మాత్రమే. పిల్లల ముందు నాన్నను చులకన చేసి మాట్లాడినప్పుడు ఒక జీవం లేని నవ్వు నవ్వేది నాన్న మాత్రమే. కుటుంబం లో వాళ్ళకి తెలీకుండా కుటుంబం కోసం కష్టపడేది నాన్న మాత్రమే. భార్య పిల్లలకు వారి పేర్లకు ముందుకు తన ఇంటి పేరు తగిలించి వారు వృద్ధిలోకి వస్తే మనసారా సంతోషించేది, వారు అభివృద్ధి పథంలో పయనించాలని మనసారా కోరుకునేది నాన్నే కదూ. ఫలానా వారి అబ్బాయి ఫలానా వారి అమ్మాయి అని పిల్లల గురించి నలుగురు గొప్పగా చెపుతున్నప్పుడు ఆ నాన్న పొందే ఆనందం సంతోషం వర్ణించతగునా! ఎక్కువ మంది అమ్మాయిలకు నాన్న అంటే ప్రాణం నాన్న మీద ఈగ వాలనివ్వరు. అది ఒక విధంగా నిజం కూడా. అందుకే ఆడపిల్ల పెళ్లిచేసి అత్తవారింటికి పంపుతున్నప్పుడు ఆ తండ్రి పడే భాధ ఇక్కడ రాయడానికి మాటలు చాలవు అమ్మ నాన్న అంటే సూర్యచంద్రులు లాంటి వాళ్ళు. అంటే వాళ్లిద్దరూ లేకపోతే మనకు రోజే లేదు అసలు రోజే లేకపోతే మనకు ఇంక జీవితం ఏమిటి? అందుకే నాన్న అంటే నాన్నే ఒక కుటుంబానికి జవాబుదారీ జీవితమంతా మందు సిగరెట్లతో కాలక్షేపం చేస్తూ మీ జీవితాన్ని పాడుచేసుకుంటూ కుటుంబాన్ని నాశనం చెయ్యకుండా బాధ్యతతో మెలిగి మీరు ఎదిగి కుటుంబాన్ని ఒక ఆదర్శ కుటుంబంగా తీర్చి దిద్దమని అందరి నాన్నలను మనసారా కోరుకుంటున్నాను

**జై నాన్న జైజై నాన్న**

**బి మల్లికార్జున దీక్షిత్ దీక్షిత్**

**ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలర్**

**కౌన్సిలింగ్ సైకాలజిస్ట్**

**సెల్ 91333 20425**

# సాయి స్వాస్తా వెల్నెస్ వారిచే ఉచిత హెల్త్ కాంప్




జగిత్యాల రూరల్, జూన్15, ప్రజాజ్యోతి:

జగిత్యాల రూరల్ గ్రామం చలిగల్ లో ఆదివారంరోజున సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ జగిత్యాల వారి ఆధ్వర్యములో చలిగల్ గ్రామములో ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ ఏన్నాకుల రాము చే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ క్యాంప్ కి హాజరు అయిన పేషేంట్స్ కి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితం గా ఉచితంగా కొన్ని అవసరమగు మందులను పేషేంట్స్ కి అందించారు ప్రతి మంగళ, బుధ, గురు వారములలో ఉచిత వైద్య సేవలు అందించి ఉచిత రక్త పరీక్ష చేసి ఉచిత మందులు ఇస్తున్నట్లు సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్, జగిత్యాల వారు తెలిపినారు ఈ సెంటర్ వారు మాట్లాడుతూ ఈ మా సంస్థను ప్రారంభించి సంవత్సరము పైగా అందచేసినారు ఈ కార్యక్రమంలో 72 మంది రోగులకు ఉచిత చికిత్స చేయగా 20 మందికి సెకండరీ పరీక్ష రాస్తే వారు జగిత్యాల సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ కు వెళ్లి ఉచిత రక్తపరీక్షలుచేయించుకుని , తదుపరి చికిత్స పొందుతాముఅని తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ వారు బాపట్ల సీతారామరాజు , పొత్తేపు భూమేశ్వర్ ఆయనది ఇప్పటి వరకు 3800 రోగులు ఉచిత చికిత్సతో పాటు మందులను ఇచ్చి వైద్యం చేసినట్టు తెలిపారు. అలాగే ఈ సంస్థ ద్వారా నలుగురు చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్ లుకూడా చేపంచినట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ , ఊటూరి శ్రీకాంత్,ఉత్తురీ వాసు , నాగలింగం , సునీత మహేష్ పాల్గొని సేవలు అందించారు

# తుకారం కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రాఖీ పటేల్ ఆశయ సాధనకు ముందుంటాం - రాఖీ పటేల్ మిత్రబృందం సభ్యులు**

మల్లాపూర్ జూన్ 15,ప్రజాజ్యోతి:

మండల కేంద్రానికి చెందిన నారా తుకారాం జీవనోపాధి కోసం మలేషియా వెళ్లి మరణించిన విషయం తెలుసుకొని రాఖీ పటేల్ మిత్రబృందం రూ.5 వేలు తుకారం కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పటేల్ అనారోగ్య కారణంతో రెండు సంవత్సరాల క్రితం భౌతికంగా దూరమయ్యారు కానీ వారి ఆశయా సాధనలకు ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. తుకారం కుటుంబం నిరుపేద కుటుంబమని వారి కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల మనోజ్ కుమార్, లవంగా శివ, కనుక రాకేష్,కొండవత్తిని రాజశేఖర్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ లైన్ మెన్ కుటుంబానికి ప్రమాద భీమా కోటి చెల్లించాలి

మల్లాపూర్ జూన్ 15,ప్రజాజ్యోతి:

మండలంలోని వాల్గొండ గ్రామంలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దుంపెట్ రాజేషం(40) విధుల్లో భాగంగా శనివారం ఉదయం వాల్గొండ శివారు వ్యవసాయ భూమిలో గల విద్యుత్ స్తంభం పై మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఇటీవల ప్రజాభవన్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లతో ఒప్పందం జరిపి విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తించే చిన్న స్థాయి నుండి సిఎండి అధికారి వరకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా విధుల్లో మరణించిన దుంపెట రాజేషం కుటుంబానికి కోటి రూపాయల ఉద్యోగ ప్రమాద భీమ వర్తింపజేయాలని ప్రాణాలను పణంగా పెట్టి నిరంతరం సేవలందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులకు ప్రభుత్వం అండగా నిలవాలని తోటి ఉద్యోగులు,మృతుడి బంధువులు కోరుతున్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పల్లకి సేవ



జగిత్యాల,జూన్ 15, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టంములోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఆదివారం (భానువారం) జ్యేష్ట మాసం, కృష్ణ పక్షం చవితి సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ను నిర్వహించారు ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఆదివారం రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని ప్రజలలో విశ్వాసం ఉంది.సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం నాడు ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజలలో భాగంగా ప్రతి వారం భక్తులచే సత్సంగం, ఆదిత్య హృదయ, భగవత్ గీత శ్లోకాలు పఠించడం అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమాలనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ జరిగింది.ఈ కార్యక్రమములో ఫౌండర్,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొద్నాల శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు గట్టు రాజేందర్,గౌరవ అధ్యక్షులు నాయిని విద్యా సాగర్ –లత,ధర్మకర్త భారతాల రాజ సాగర్,ఏ పి రాజయ్య,మల్లారెడ్డి, రాజేష్ అర్చకులు చిలక ముక్కు నాగరాజు, విష్ణు.భక్తులు తదితరులు పాలుగొన్నారు

## మున్నూరు కాపు అధ్యక్షునిగా మరాఠీ సత్తయ్య ఏకగ్రీవం

మల్యాల ,జూన్ 15, ప్రజా జ్యోతి:



మల్యాల మండల మున్నూరు కాపు అధ్యక్షునిగా మరాఠీ సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని మున్నూరు కాపు కులస్తులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ల రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షులుగా మరాఠీ సత్తయ్య, ఉపాధ్యక్షులుగా నులుగొండ సురేష్, జనరల్ సెక్రటరీగా వెలిగొండ గంగాధర్, ఉప జనరల్ సెక్రటరీగా దిండు ప్రవీణ్, కోశాధికారిగా మరాఠీ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా దొనకంటి గంగాధర్, గాండ్ల మల్లేశం, ముదం మల్లేశం, సలహాదారులుగా కొల్లూరి గంగాధర్, మీడియా కన్వీనర్ గా వంగల రమేష్, ప్రచార కార్యదర్శిగా ముదం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## తైక్వాండో శిక్షణ పూర్తి విద్యార్థులకు బెల్ట్ ప్రధాన కార్యక్రమం



**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 15,(ప్రజాజ్యోతి):** మెట్ పల్లి క్లబ్ ప్రాంగణంలో తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బెల్ట్స్, సర్టిఫికెట్ ప్రధానం చేసే కార్యక్రమంలో నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అనంతరం డాక్టర్ రఘు మాట్లాడుతూ విద్యార్థులు ఈ తైక్వాండో శిక్షణ నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ, మానసికంగా శారీరకంగా దూరంగా ఉంటారని దీనివల్ల భవిష్యత్తులో ఉద్యోగాల విషయంలో గానీ జీవితంలో గానీ ఈ శిక్షణ వీరికి ఎంతగానో ఉపయోగపడుతుందని శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు ఆత్మ రక్షణ కోసం కూడా తైక్వాండో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఇదేవిధంగా అత్యుత్తమమైన శిక్షణని అందుకుంటూ ఇక్కడ శిక్షణ ఇస్తున్నటువంటి ట్రైనర్స్ యొక్క సలహాలు సూచనలు తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అధ్యక్షులు గంగ రావు, రాష్ట్ర రిఫరీ ట్రెజరీ మెంబర్ జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సంతోష్ మెట్పల్లి ప్రెసిడెంట్ ఎండి యాసిన్ ,మాస్టర్ తైక్వాండో అధ్యక్షులు అజయ్ , టైక్వాండో శిక్షకులు రమేష్, యోగ గురువు బాలయ్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ జూన్ 15,ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల ను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి, మండల అధ్యక్షుడు పుండ్రా శ్రీనివాస్ రెడ్డి, ఎల్క కమలాకర్, మరిపల్లి మల్లయ్య, ఎర్ర భూమయ్య, బండారి రమేష్, కొత్తపల్లి రాకేష్, రామ లక్ష్మణ్,నుతిపల రాజం, గోపిడి శేఖర్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాన కాలంలో అంతా బురదమయం

**రాయికల్ అల్లీపూర్ గ్రామం జూన్15 ( ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఆదివారం వేసవి సెలవులు ముగించుకున్న సందర్భంగా కుటుంబ సమేతంగా, చిన్నారులు కలిసి పోచమ్మ అమ్మవారికి కోడిని కోసి మొక్కులు చెల్లించుకొని దర్శనం చేసుకోవడం జరిగింది. తరువాత తాళ్ల ఎల్లమ్మ గుడికి మొక్కులు చెల్లించడానికి వెళ్ళితే రహదారి అధ్వానంగా ఉంది. నడక మార్గాన పోవడానికి కూడా వీలు లేకుండా పోతుంది. దీనికి సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు

**- అందని ద్రాక్షలా ఎదురుచూస్తున్న అర్హులు**

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలి - మండల బిజెపి పార్టీ డిమాండ్**

**మల్లాపూర్ జూన్ 15,ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందాయని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందలేవని నిరుపేదలకి అందాల్సిన ఇండ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకి కేటాయించడం సమంజసం కాదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని డిమాండ్ చేశారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై యువకుల యొక్క సిబిల్ స్కోర్ అతికించి వారికి ఎక్కడ కూడా లోన్లు రాకుండా మనోభావాలు కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఎద్దేవా చేశారు. మండలంలో అలాగే పలు గ్రామాలలో మరణించిన రైతులకు రైతు భరోసా వర్తించకపోవడం సిగ్గుచేటని ప్రశ్నించారు. ప్రభుత్వం గద్దెక్కిన నుండి ఆరుగారంటీల నుండి ఎలాంటి పథకం



పూర్తిస్థాయిలో ప్రజల్లోకి చేరలేదని కేవలం రానున్న స్థానిక ఎలక్షన్ల కోసమే ప్రజలను మభ్యపెడుతున్నారని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బిజెపి మండల సీనియర్ నాయకులు కోరుట్ల రాములు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజ్, ఇల్లెందుల మనోజ్ కుమార్, కొండబత్తిని రాజశేఖర్,పిట్ల సాయిరాం, గంగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం

**రఘునాథపల్లి, జూన్ 15( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామంలో తేదీ 10-6-2025 రోజున సిద్దిపేట హైవే లో గబ్బెట్ట గ్రామానికి చెందిన కొడిశాల కుమారస్వామి మరణించినాడు దీనికి స్పందించిన జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తన చిన్ననాటి స్నేహితులు వారికి తోచిన ఆర్థిక సహాయం 90 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి మాట్లాడుతూ సంతోషంలోనే కాదు ఆపదలో కూడా స్నేహమే మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలబడటం ద్వారా స్నేహితులందరికీ ఒక గొప్ప అనుభూతి కలుగుతుంది అన్నారు అదేవిధంగా కుటుంబ యజమానిని కోల్పోవటం ద్వారా ఆర్థిక మానసిక స్థితిగతులను మార్చడంలో స్నేహితులే మొదటి వరుసలో నిలబడటం అనేది ఒక గొప్ప విషయంగా భావిస్తున్నాను అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉండబడిన స్నేహితులు వారి వారి కుటుంబాల స్నేహితులకు చేదోడువాదోడుగా నిలబడడం ద్వారా సమాజాభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తన చిన్ననాటి స్నేహితులు గద్దల.కిషోర్ కంతి, రాజయ్య కలకోట. ఏకాంతం దామెర.పరమేశ్వర్ కొమ్ముల, రంజిత్ కిషన్ రావు, మాదారపు,ప్రేమ్ గుండె. విజయ్ పుట్టల. సత్యం మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17న భూపాలపల్లిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**- పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పిలుపు.**

**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి 15 జూన్ 2025:** ఈనెల 17 మంగళవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఆలనా...పాలన

**తను కరిగి.... ఇంటికి వెలుగై**

**దారి చూపే దైవం...నిలువెత్తు బాధ్యత..**

**నేనున్నానని భరోసా ... నేడు ఫాదర్స్ డే**

**కొనరావుపేట:** జూన్.15(ప్రజా జ్యోతి) నాన్నంటే కేవలం రెండు అక్షరాల పదం మాత్రమే కాదు ఆరడుగుల నిలువెత్తు బాధ్యత కూడా వేలు పట్టి నడిపించడం దగ్గర నుంచి వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ఉన్నతమైన జీవితాన్ని ప్రసాదించే వరకు కడుపులో ఆకలిని భరిస్తాడు కళ్ళల్లో నీళ్ల కనిపించకుండా జాగ్రత్త పడతాడు తండ్రిగా జన్మనిస్తాడు సమాజాన్ని పరిచయం చేసే మార్గదర్శిగా దారి చూపుతాడు విద్యాబుద్ధులు నేర్పి గురువ వుతాడు స్నేహితుడులా చేరదీస్తాడు ఆత్మీయుడిలా ఆదరిస్తాడు అన్నింట కానీ కనిపిస్తాడు పిల్లలు ఎదిగే వరకు కొవ్వొత్తిలా కాలుతూనే ఉంటాడు చితిమంటల్లో కట్టే కాలేవరకు బిడ్డల భవిష్యత్తు కోసం తాపత్రయపడతాడు నేడు ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం



కుటుంబ సభ్యులతో అరవింద్

**అంతా నాన్న చలవే...**

కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన రైతు బిడ్డ కాదాసు అంజయ్య -జయ దంపతుల కు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు అరవింద్ చదువులో ముందు%శీ%డడంతో అంజయ్య వ్యవసాయం చేస్తూ హైదరాబాదులోని మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ చదివించాడు తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైనట్లు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నని తండ్రి వ్యవసాయం చేస్తున్న సంపదతోనే చదువుకొని ప్రిపేర్ అయ్యానని తండ్రి పడిన కష్టానికి గుర్తింపుగా కానిస్టేబుల్ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని తెలిపారు